క్లుప్తంగా

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక


నవ్యశ్రీ


కిరణ్మయి

మానకొండూర్: రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్–17 క్రికెట్ పోటీల్లో బాలికల విభాగంలో పాల్గొనే కరీంనగర్ ఉమ్మడి జిల్లా జట్టుకు మండలంలోని అన్నారం జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులు జె.కిరణ్మయి, ఎమ్.నవ్యశ్రీ ఎంపికైనట్లు హెచ్‌ఎం సుదర్శనం తెలిపారు. విద్యార్థులను సర్పంచ్ బొట్ల కిషన్, పీఈటీ శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ అనిల్, ఉపాధ్యాయులు అభినందించారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి


అభిలాష్, ఎస్సై

గంగాధర: కరీంనగర్‌లోని జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్ కోర్టులో ఈనెల 30న నిర్వహించే లోక్ అదాలత్ కార్యక్రమాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని గంగాధర ఎస్సై పుల్ల అభిలాష్ సూచించారు. రోడ్డు ప్రమాదం, ఇరుపక్షాల దాడులు, చీటింగ్, వివాహ సంబంధం కేసులతో పాటు, పిటి కేసులు, డ్రంకెన్ డ్రైవ్ వంటి కేసుల్లోని బాధితులు నేషనల్ లోక్ అదాలత్‌లో రాజీ పడవచ్చని పేర్కొన్నారు. రాజీ పడదగ్గ కేసుల్లో ఇరుపక్షాలవారు పంతాలకు పోకుండా సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు.

మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా వసంత్


వసంత్, రవీందర్‌ను సన్మానిస్తున్న నాయకులు

హుజూరాబాద్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా తునికి వసంత్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దేవునూరి రవీందర్‌ను నియమించినట్లు జిల్లా ఇన్‌చార్జి వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో వసంత్, రవీందర్‌ను సన్మానించారు. ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రుద్రారపు రామచంద్రం, ఇంజం వెంకటస్వామి, మారేపల్లి శ్రీనివాస్, కొండ్ర నరేశ్, బత్తుల రాజలింగం, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, బొడ్డు సంజీవ్, మొలుగూరి శ్రీనివాస్, తునికి సమ్మయ్య, వేల్పుల ప్రభాకర్, మోరే సతీశ్, మిడిదొడ్డి శ్రీనివాస్, మాట్ల బుచ్చయ్య, మహమ్మద్ రఫీ, కలవల మల్లయ్య, రుద్రారపు రవితేజ, కాటిక రవి తదితరులు పాల్గొన్నారు.

నాగుపాము హల్‌చల్


పట్టుకున్న పామును చూపుతున్న అఫ్జల్

హుజూరాబాద్ రూరల్: పట్టణంలోని సూపర్‌బజార్ రోడ్డులో శ్రీరామ క్లీనిక్ సెంటర్, వేణు ఎలక్ట్రికల్స్ దుకాణంలో శనివారం నాగుపాము హల్‌చల్ సృష్టించింది. పాములు పట్టే అఫ్జల్‌కు సమాచారం అందించగా, వెంటనే అక్కడికి చేరుకొని చాకచాక్యంగా పామును పట్టుకొని పట్టణ శివారులో విడిచిపెట్టారు.

జాతీయ రైతు దినోత్సవం


రైతులను సన్మానించిన ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ బాధ్యులు

చిగురుమామిడి/గన్నేరువరం: జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లిలో పలువురు రైతులను ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ(ఎఫ్‌పీవో) ఆధ్వర్యంలో సన్మానించారు. సర్పంచ్ సన్నీల్ల వెంకటేశం, సొసైటీ అధ్యక్షుడు మంద శ్రీనివాస్, ఉపసర్పంచ్ మల్లికార్జున్‌రెడ్డి, డైరెక్టర్లు రాజబహదూర్, నర్సింహారెడ్డి, వెంకటన్న, బరిగెల సంపత్, కొలిపాక సులోచన తదితరులు పాల్గొన్నారు. అలాగే గన్నేరువరం మండలకేంద్రం తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెల జగన్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బాలయ్య, తిరుపతిగౌడ్, శ్రీనివాస్, జలపతి, అంజయ్య, నర్సయ్య, ప్రతాప్‌రెడ్డి, మల్లయ్య, సత్తయ్య, కొమురయ్య, కనుకయ్య పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్లు పంపిణీ

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని చెల్పూర్, రంగాపూర్, జూపాక గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు శనివారం గంగిశెట్టి మధురమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లను ట్రస్టు నిర్వాహకుడు గంగిశెట్టి జగదీశ్వర్ అందజేశారు. ప్రధానోపాధ్యాయులు అనురాధ, ప్రదీప్, సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కన్నులపండువగా ముక్కోటి ఏకాదశి


కేసీ క్యాంపులోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


రేణికుంటలోని శ్రీతిరుమలప్ప ఆలయంలో..

హుజూరాబాద్/శంకరపట్నం/జమ్మికుంట/రామడుగు/తిమ్మాపూర్/వీణవంక/ఇల్లందకుంట/హుజూరాబాద్‌రూరల్: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం జిల్లావ్యాప్తంగా సీతారామచంద్రస్వామి, శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. భక్తులు ఉత్తర ద్వారం దార స్వామివారిని దర్శించుకున్నారు. హుజూరాబాద్ పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి, కేసీ క్యాంప్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి, శంకరపట్నం మండలం కొత్తగట్టు మత్స్యగిరీంద్రస్వామి, జమ్మికుంట మున్సిపల్ పరిధి వెంకటాద్రినగర్‌లోని శ్రీవెంకటేశ్వరస్వామి, అబాది జమ్మికుంట శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి, గీతమందిర్, రైల్వేస్టేషన్ శ్రీరామాలయం, పంచముఖ ఆంజనేయస్వామి, భక్తాంజేయస్వామి ఆలయాలు, రామడుగు మండలం గోపాల్‌రావుపేట అల్ఫోర్స్ పాఠశాలలో ముక్కోటి ఏకాదశి పర్వదినంపై నాటిక ప్రదర్శించారు. వెలిచాల శ్రీలక్ష్మీనరసింహస్వామి, వెదిర శ్రీవేంకటేశ్వరస్వామి, గోపాల్‌రావుపేట శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాల్లో స్వామివారిని ఉత్తర ద్వారం ద్వార దర్శించుకున్నారు. వెలిచాల శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. తిమ్మాపూర్ మండలం ఎల్‌ఎండీకాలనీ ఆండాలు పద్మావతి శ్రీవేంకటేశ్వరస్వామి, రేణికుంటలోని శ్రీ తిరుమలప్ప, వీణవంక మండలంలోని పలు ఆలయాలు, ఇల్లందకుంట శ్రీసీతారామచంద్రస్వామి, హుజూరాబాద్ మండలంలోని సింగాపూర్ గ్రామంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.


వేడుకల్లో అల్ఫోర్స్ విద్యార్థులు

ముందస్తు క్రిస్‌మస్ వేడుకలు


చొప్పదండి: క్రిస్‌మస్ వేడుకల్లో విద్యార్థులు

చొప్పదండి/హుజూరాబాద్‌రూరల్/జమ్మికుంట: చొప్పదండి మండల కేంద్రంలో శనివారం ముందస్తు క్రిస్‌మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేరీమాతా, శాంతాక్లాజ్ వేషధారణలో విద్యార్థులు అలరించగా, సాంస్కృక కార్యక్రమాలు నిర్వహించారు. హుజూరాబాద్ మండలం తుమ్మనపల్లి ఏకశిల సీబీఎస్ఈ పాఠశాలలో వేడుకలు జరుగగా, చైర్మన్ డా.గౌరు తిరుపతిరెడ్డి, ప్రిన్సిపాల్ చిదురాల దినేశ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ నూతి కిరణ్మయి, స్టాఫ్ ఇన్‌చార్జి నరేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జమ్మికుంట పట్టణంలోని ఎంపీఆర్ గార్డెన్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు క్రైస్తవులకు దుస్తులు పంపిణీ, కేక్ కట్ చేసి, విందు భోజనం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపెల్లి రాజేశ్వర్‌రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పొనగంటి మల్లయ్య, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, నియోజకవర్గ పాస్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు జాషువా, మండల అధ్యక్షుడు సత్యరాజ్, పాస్టర్లు రవీందర్, ఎస్ఎల్ ఆనందం తదితరులు పాల్గొన్నారు.


హుజూరాబాద్‌రూరల్: వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు


జమ్మికుంట: దుస్తులు పంపిణీ చేస్తున్న చైర్మన్

పేదల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం

- మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ


దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూర్: పేద ప్రజల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలోని ఫంక్షన్‌హాల్‌లో క్రైస్తవులకు ప్రభుత్వం అందజేసిన దుస్తులను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. డిసెంబర్ మాసానికి ప్రాముఖ్యత ఉందన్నారు. నియంతృత్వ పాలన నుంచి తెలంగాణ విముక్తి చెందిదని వివరించారు. పేద ప్రజల పక్షాన పోరాడే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించారని వివరించారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఫుడ్ కార్పొరేషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, ఎంపీపీ ముద్దసాని సులోచన–శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, సర్పంచ్ బొల్ల మురళీ, ఎంపీటీసీలు ఎరవేని రామాంజనేయులు, చలిగంటి సంపత్, రేమిడి శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, గసికంటి సంపత్, వరహాల చారి, కనుక రాజేశం, కొత్తకొండ శంకర్, ముక్కెర సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

రసమయి దిష్టిబొమ్మ దహనం


దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

తిమ్మాపూర్: మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు శనివారం ఎల్‌ఎండీ పోలీస్ స్టేషన్ సమీపంలో దహనం చేశారు. బీఆర్ఎస్ మానకొండూర్ విస్తృతస్థాయి సమావేశంలో రసమయి బాలకిషన్, ఎమ్మెల్యే కవ్వంపల్లిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీంతో తిమ్మాపూర్‌లో కాంగ్రెస్ నాయకులు నిరసన తెలిపారు. ప్రజాప్రతినిధుల గురించి ఎలా మాట్లాడాలో కూడా రసమయికి తెలియడం లేదన్నారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలని సూచించారు. రానున్న ఎంపీ ఎన్నికల కోసమే రసమయి నియోజకవర్గంలో తిరుగుతున్నారని, తర్వాత కనీసం కార్యకర్తలకు కూడా ముఖం చూపించని పరిస్థితి ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రాము, జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, అధికార ప్రతినిధులు ఎల్కపెల్లి సంపత్, గవ్వ రాజేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ఎల్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెన్న బోయిన రవి, మండల కోఆర్డినేటర్ సమద్, 8వ డివిజన్ అధ్యక్షుడు తమ్మనవేని రమేశ్, ఎంపీటీసీలు బండారి రమేశ్, కొత్త తిరుపతిరెడ్డి, నాయకులు తాజుద్దీన్, మాచర్ల అంజయ్య, గంకిడి లక్ష్మారెడ్డి, దన్నమనేని సురేందర్‌రావు, శ్రీగిరి రంగారావు, సింగం శ్రీనివాస్, ఎలుక రాజు, చిరంజీవి, సంపత్‌రెడ్డి, మార్క నరసయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు సన్మానం


క్రీడాకారులను సన్మానిస్తున్న నాయకులు

హుజూరాబాద్: జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను శనివారం హైస్కూల్ క్రీడా మైదానంలో హాకీ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తిలో అండర్–17 బాలుర విభాగంలో రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్‌లో రాజేశ్, బాలికల విభాగంలో మేఘన, దత్తప్రియ, నికిత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికయ్యారు. కామారెడ్డిలో నిర్వహించిన అండర్–14 హాకీ టోర్నమెంట్‌లో నిమ్మటూరి మిధున, బాలుర విభాగంలో కొండపాక రిత్విక్ జాతీయస్థాయి టోర్నమెంట్‌కు ఎంపికయ్యారు. క్రీడాకారులను ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హాకీ క్లబ్ కార్యదర్శి గంగిశెట్టి ఉమామహేశ్వర్, చింత శ్రీనివాస్, కోచ్ శ్రీనివాస్, కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్, వేల్పుల రత్నం, భూసారపు శంకర్, భీమగొని సురేష్, శ్యామ్, తిరుపతి శాలువాలతో సన్మానించి అభినందించారు. సీనియర్ క్రీడాకారులు మాటూరి రాజేశ్, నిమ్మటూరి సాయికృష్ణ, గుడ్డెలుగుల ప్రదీప్, రాజకుమార్, బత్తుల సమ్మయ్య, వెంపటి సతీశ్, సలీం, పంజాల శ్రీధర్‌గౌడ్, సారయ్యగౌడ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ప్రారంభం

చొప్పదండి: పట్టణ శివారులో నూతనంగా నిర్మించిన వనదుర్గ ఆలయంలో యంత్ర శిలా విగ్రహ స్థిర ప్రతిష్ఠ కార్యక్రమాన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. గణపతి పూజతో ప్రారంభించి మంగళవాయిద్యాలతో, డప్పుచప్పుళ్ల, డోలు కోలాటాలతో అమ్మవారి విగ్రహాన్ని పట్టణంలో శోభాయాత్ర నిర్వహించారు. కుల సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం హోమం, జలాధివాసం చేపట్టారు. రాత్రి భజనమండలి సభ్యులు భజనలతో హోరెత్తించారు. పోలోజు చరణాచార్యుల ఆధ్వర్యంలో జరిగిన ప్రతిష్ఠాపన కార్యక్రమంలో నిర్వాహక సభ్యులు చీకట్ల లచ్చయ్య, దండె రాజయ్య, నలుమాచు రామకృష్ణ, గంగయ్య, గుర్రం మల్లారెడ్డి, కటుకం భూమయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గీతకార్మికుడికి గాయాలు

వీణవంక: మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన గీతకార్మికుడు ఉయ్యాల ఎల్లయ్య తాటిచెట్టు పై నుంచి జారి పడటంతో గాయాలు అయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం ఉదయం తాటి వనంలో తాటి చెట్టు ఎక్కుతుండగా మోకు జారడంతో కింద పడ్డాడు. తోటి కార్మికులు గమనించి వెంటనే జమ్మికుంటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి..

హుజూరాబాద్‌రూరల్: పట్టణంలోని జమ్మికుంట రోడ్‌లో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైనాయి. రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనగా ప్రతాపవాడకు చెందిన శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హుజూరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

బస్సు సౌకర్యం కల్పించండి


పుష్పగుచ్ఛం అందజేస్తున్న కోరటపల్లి గ్రామస్తులు

రామడుగు: మండలంలోని కోరటపల్లి గ్రామానికి, కరీంనగర్ నుంచి రామడుగు మోడల్ స్కూల్‌కు నిత్యం ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరారు. శనివారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కలిసి వినతిపత్రం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

ఉద్యోగ సాధనపై దృష్టి పెట్టాలి


మాట్లాడుతున్న డాక్టర్ రాజేశ్వర్‌రావు

హుజూరాబాద్‌రూరల్: విద్యార్థులు కళాశాలలో చేరిన మొదటి రోజు నుంచే ఉద్యోగ సాధనపై దృష్టి పెట్టాలని కిట్స్ హ్యూమానిటీస్ అండ్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ రాజేశ్వరరావు అన్నారు. మండలంలోని సింగాపూర్ కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈఈఈ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లర్నింగ్, సీఎస్ఈ విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కళాశాల కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. రిజిస్ట్రార్ పి.వెంకటయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.మల్లయ్య, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో నో బ్యాగ్ డే


రెవెళ్ళ పోస్టాఫీస్ వద్ద విద్యార్థులు

చొప్పదండి: మండలంలోని పాఠశాలల్లో నాల్గో శనివారం పురస్కరించుకొని విద్యార్థులచే నో బ్యాగ్ డే నిర్వహించారు. రెవెళ్ళి యూపీఎస్ విద్యార్థులు స్థానిక పోస్టాఫీస్‌ను సందర్శించారు. పోస్టాఫీస్‌లో అందిస్తున్న సేవలను తెలుసుకున్నారు. హెచ్‌ఎం ముల్కల కుమార్, పోస్ట్‌మాస్టర్ వెంకటస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని లిటిల్స్ ఐలాండ్ పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. కరస్పాండెంట్ కడారి రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

26న అక్షింతల యాత్ర

గన్నేరువరం: అయోధ్య రాముని అక్షింతలతో ఈ నెల 26న మండలంలోని గుండ్లపల్లి నుంచి గన్నేరువరం వరకు అక్షింతల యాత్ర ప్రారంభమవుతుందని రామజన్మభూమి ట్రస్ట్ సభ్యులు తెలిపారు. శనివారం మండలంలోని ఖాసీంపేట శ్రీమానసాదేవి ఆలయంలో వివిధ గ్రామాల అర్చకులు, భక్తులతో సమావేశమయ్యారు. యాత్ర అనంతరం అక్షింతలను ప్రతి ఇంటింకీ చేరేలా పంపించడం జరుగుతోందన్నారు. ఆలయ చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి, బీఆర్ఎస్, బీజేపీ మండల అధ్యక్షులు గంప వెంకన్న, నగునూరి శంకర్, రామకృష్ణ, పర్శరాములు, బుర్ర శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా కేశవస్వామి కల్యాణోత్సవం



చొప్పదండి: పట్టణంలోని శివకేశవ ఆలయంలో శనివారం శివ, కేశవులకు కల్యాణ ఉత్సవం నిర్వహించారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని నిర్వాహకులు వివేకానంద యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఉదయం శివస్వామి, కేశవస్వామి ఉత్సవమూర్తులకు ఆలయ అర్చకులు, పురోహితులు కల్యాణ ఘట్టం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం అవకాశం కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, అర్చకులు సింహాచలం మురళిమోహనాచార్యులు, ప్రభాకరాచార్యులు, జే.సత్యనారాయణ, దండె శ్రీనివాస్, దూస రాము, పూసాల భూమేశ్వర్, తిరుపతి పాల్గొన్నారు.


పీవీ జిల్లా ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి


మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న జేఏసీ నాయకులు

హుజూరాబాద్: హుజూరాబాద్‌ను పీవీ జిల్లాగా ఏర్పాటు చేయాలని కోరుతూ శనివారం జిల్లా సాధన జేఏసీ నాయకులు వంగరలో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. హుజూరాబాద్ జిల్లా ఏర్పాటు అంశం తన దృష్టికి వచ్చిందని, ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో జేఏసీ కన్వీనర్ భీమోజు సదానందం, సైదాపూర్ మాజీ ఎంపీపీ పొడిశెట్టి వెంకటరాజం, పల్కల ఈశ్వర్‌రెడ్డి, వేల్పుల రత్నం, ఈదులకంటి రవీందర్‌రెడ్డి, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, తాటిపెల్లి రాజన్న, మహమ్మద్ రఫీ, మోరే సతీశ్, సత్తిరెడ్డి, బత్తుల రాజలింగం, రామ్‌రాజేశ్వర్, వేల్పుల ప్రభాకర్, క్యాస రమేశ్, కాటిక రవి, ఆయా మండలాల నాయకులు పాల్గన్నారు.

బావులను పూడ్చి వేయొద్దు

- ఆదుకోవాలని ఎమ్మెల్యేకు విన్నపం


గునుకులకొండాపూర్‌లో బావి పూడ్చివేత

గన్నేరువరం: మిడ్‌మానేరు ప్రాజెక్టు కుడికాల్వకు అనుసంధానంగా మండలంలో నిర్మించిన ఉప కాలువల పక్కన గల వ్యవసాయబావుల పూడ్చివేతను అధికారులు నిలిపివేయాలని బీజేపీ నాయకులు, గునుకులకొండాపూర్ మాజీ సర్పంచ్ సొల్లు అజయ్‌వర్మ, రైతులు కోరారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు కుడికాల్వతో పాటు గునుకులకొండాపూర్, చీమలకుంటపల్లె గ్రామాల్లోని ఉపకాల్వలు 13,14 పక్కన గల వ్యవసాయబావుల పూడ్చివేతకు ఇరిగేషన్‌శాఖ అధికారులు శనివారం శ్రీకారం చుట్టారు. కొందరి రైతులకు చెందిన బావుల నష్టపరిహారం అందలేదని, మరికొందరి తక్కువ స్థాయిలో వర్తింపజేశారని రైతులు పేర్కొంటున్నారు. ఇన్నాళ్లు వ్యవసాయ బావులపై ఆధారపడి పంటలు సాగు చేసుకున్నామని, ఇప్పుడు తమ పరిస్థితి ఏమిటని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బావుల వల్ల కాల్వల వెంట రాకపోకలకు ఎలాంటి ప్రమాదం లేదని, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. అధికారులు మాత్రం 2007లో వ్యవసాయ భూములతో కలిపి బావులకు సైతం పరిహారం అందించడం జరిగిందని, 2013 నుంచి భూములు, బావులకు వేర్వేరుగా పరిహారం వర్తింపజేస్తామని అంటున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టు పనులు పూర్తి దశకు చేరుకున్నందున్న ఈ పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. దీంతో పాటు ఉప కాల్వలకు ఇరుపక్కల రహదారి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కాగా గతంలో కొందరు ఈ పనులను నిలిపివేయాలని కోరుతూ కోర్టుల్లో న్యాయ పోరాటం చేశారు.

ఘనంగా పీవీ నరసింహారావు వర్ధంతి


పీవీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

హుజూరాబాద్/హుజూరాబాద్‌రూరల్: మాజీ ప్రధానమంత్రి పీవీ నర్సింహారావు 19వ వర్ధంతిని శనివారం అలయన్స్ క్లబ్, పీవీ సేవాట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ, దేశంలో స్వయం పాలన ప్రారంభమైన సందర్భంలో ప్రధానమంత్రి పదవిని అధిష్టించిన నాయకుల్లో పీవీది ప్రత్యేక స్థానమని గుర్తు చేసుకున్నారు. అలాగే మండలంలోని సింగాపూర్ కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో పీవీ వర్ధంతిని నిర్వహించారు. నాయకులు బత్తుల మనోజ్, రామలింగారెడ్డి, తూము వెంకటరెడ్డి, విద్యాసాగర్, టి.మాధవరావు, రావుల తిరుపతిరెడ్డి, సదానందం, పంజాల సుధాకర్, హ్యూమానిటీస్ అండ్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ వి.రాజేశ్వర్‌రావు, రిజిస్ట్రార్ పి.వెంకటయ్య, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసరావు, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

అయోధ్య రాముడి అక్షింతల ఊరేగింపు


అక్షింతలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకెళ్తున్న భక్తులు

హుజూరాబాద్: శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ ద్వారా వచ్చిన అయోధ్య రాముడి అక్షింతలను శనివారం హుజూరాబాద్ పట్టణంలో భక్తులు మేళతాళాల మధ్య, కోలాట నృత్యాలతో ఘనంగా ఊరేగించారు. పట్టణంలోని అయ్యప్పస్వామి, వాసవి కన్యకాపరమేశ్వర, హనుమాన్, రామాలయం వద్దకు పల్లకి ద్వారా వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. జనవరి 1 నుంచి ఇంటింటికీ వెళ్లి అక్షింతలను పంచడం జరుగుతుందని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ నిర్వాహకులు గుంటి శ్రీనివాస్, కళ్లెపు రవీందర్‌రావు తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బీజేపీ, వీహెచ్‌పీ, ఆర్యవైశ్య, వాసవి క్లబ్, అయ్యప్ప సేవా సమితి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.